# కమనీయం రాములోరి కళ్యాణం..



శ్రీ సీతారాముల మూల విగ్రహాలు





కళ్యాణోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్,

- కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం
- పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అమల
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ...
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- అంతా....రామమయం....

**వంగూరు, మార్చి 30, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అపరభద్రాదిగా పేరొందిన చారకొండ మండలం శిర్స నగండ్ల గుట్టపై అశేష జనవాహిని మధ్య రాములోరి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత శోభయమానంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళ వాయిద్యాలతో అంగరంగా వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిపించారు. కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వలబాలరాజు అమల దంపతులు పట్టువ స్త్రాలు, తలంబ్రాలు అధికార లాంఛనాలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎస్పీ కె. మనోహర్ దంపతులు, జాతీయ ఓబీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి, డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, బీజేపీ అచ్చంపేట నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్‌భీమా, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌రావులు హజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సీతారాముల మూల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి జిలకర, బెల్లం పెట్టి ముత్యాల తలంబ్రాలు భక్తులు తిలకిస్తుండగా పోసి శుభకృత్ సంవత్సర ఉత్తరాయ వసంత రుతువు చైత్రమాస శుక్లపక్ష నవమి పుష్య నక్షత్రం గురువారం మధ్యాహ్నం 12 గంటలకు శిర్సనగండ్ల గుట్టపై శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని అధికార లాంఛనాలతో అంగరంగా వైభవంగా జరిపించారు. కళ్యాణో త్సవానికి విచ్చేసిన అతిథులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు..**

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు శిర్సనగండ్ల గుట్టకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కళ్యాణ మండపం చలువ పందిళ్లు, ప్రత్యేక ఎల్ఈడలను ఏర్పాటు చేశారు. భక్తులకు దాహార్తిని తీర్చేందుకు తాగునీటి సౌకర్యం కల్పించారు. వైద్య సిబ్బంది క్యాంప్‌ను ఏర్పాటు చేసి మందులను ఏర్పాటు చేశారు. దాతలు, ఆలయ సిబ్బంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులను ఎండ తాకిడి నుంచి కాపాడేందుకు మజ్జిగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా గుట్ట వద్దకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు నిర్మల విజయేందర్‌గౌడ్, భీమమ్మలాలుయాదవ్, శిర్సనగండ్ల సర్పంచ్ యాతం శారద శ్రీనివాస్, చారకొండ సర్పంచ్ విజయేందర్‌గౌడ్, మర్రిపల్లి సర్పంచ్ నరేష్‌నాయక్, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, చారకొండ సింగిల్‌విండో చైర్మన్ గుర్వయ్యగౌడ్, సీఐలు రామకృష్ణ, సైదులు, ఎస్ఐలు కళ్యాణ్‌రావు, కురుమూర్తి, రమేష్, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు...**

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తుండగా భక్తులు కళ్యాణోత్సవం తిలకిస్తుండగా చేతివాటం ప్రదర్శించే వారుంటారని గుర్తిస్తూ కళ్యాణోత్సవం తిలకిస్తున్న భక్తులను అప్రమత్తం చేశారు. దొంగలు ఉన్నారు జాగ్రత్త అంటూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తూ భక్తుల అభరణాలను కొల్లగొట్టకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డీఎస్పీ గిరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు కళ్యాణ ప్రాంగణమంతా సీసీ కెమెరాలతో అమర్చి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు చేపట్టారు.



అమ్మవారి మెడలో తాళి వేస్తున్న ఆలయ అర్చకులు



కళ్యాణోత్సవంలో భక్తులు



# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

## శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి దంపతులు..

**వనపర్తి ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త:** వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణోత్సవంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మంత్రి దంపతులు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు పట్టువస్త్రాలతో ఊరేగింపుగా వచ్చి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో కళ్యాణోత్సవం జరిపించారు. పట్టణంలోని అన్ని రామాలయాలకు ఆంజనేయ స్వామి గుడిలో జరిగే సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మెన్‌రమేష్ గౌడ్, కౌన్సిలర్లు భువనేశ్వరి, ఆవుల రమేష్, సూర్యవంశం గిరి తదితరులు పాల్గొన్నారు.



పట్టు వస్త్రసాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మంత్రి దంపతులు

## శ్రీరాముని కృపతో మహబూబ్‌నగర్ మరింత అభివృద్ధి చెందాలి..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త :** శ్రీరాముని కృపతో మహబూబ్‌నగర్ మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శ్రీరామ నవమి సందర్భంగా పట్టణంలోని వివిధ దేవాలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలకు మంత్రి హాజరయ్యారు. అంతకు ముందు ఆయన నివాసం నుంచి శ్రీనివాస కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాల కోసం మంత్రి సతీసమేతంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. మొదట పట్టణంలోని టీచర్స్ కాలనీలోని రామాలయంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని భగీరథ కాలనీలోని ఆంజనేయస్వామి దేవాలయం, ధనలక్ష్మి కాలనీలోని ఆంజనేయస్వామి దేవాలయం, పంచముఖ హనుమాన్ కాలనీలోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం, టిడి గుట్ట తిరుమలనాథ దేవాలయం, కోస్గి రోడ్ రామాంజనేయస్వామి ఆలయం, హనుమాన్‌పురలోని పవనపుత్ర వీరాంజేయస్వామి దేవాలయం, శవశక్తినగర్ శివాలయం, రాంమందిర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ చంద్రగురుస్వామి రామమందిరం, రామకోటి స్థూపాలయం తదితర దేవాలయాల్లో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో మంత్రి పాల్గొని శ్రీ సీతారాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలుచోట్ల భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్ అంటే కనీసం తాగునీరు కూడా దొరకని పరిస్థితులే గుర్తుకు వస్తాయన్నారు. ఇప్పుడే మన జిల్లా కేంద్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. శ్రీరాముని శోభాయాత్రలో మర్లు, ఎస్సార్‌నగర్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయ కమిటి ఆధ్వర్యంలో మర్లు ప్రధాన రహదారిలో శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటు చేసిన శోభాయాత్రలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



శ్రీరామ నవమి వేడుకల్లో మంత్రి

## కాటన్‌మిల్లు వెంకటేశ్వరస్వామి ఆలయంలో మిని కళ్యాణ మండపం..

**రూ. 50 లక్షలతో నెలరోజుల్లో పనులు ప్రారంభిస్తాం**

**బోర్‌వెల్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త :** ప్రతి పండగకు అంగరంగ వైభవంగా పూజలు జరిగే కాటన్‌మిల్ వెంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలసిల్లిన ఆలయం నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను రూ. 50 లక్షల్లో మిని కళ్యాణ మండపం నిర్మిస్తామని ఇందుకు సంబంధించిన పనులను నెల రోజుల్లోనే ప్రారంభిస్తామని మంత్రి స్పష్టం చేశారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకుల విజ్ఞప్తి మేరకు ఇటీవలే వేయించిన బోర్‌వెల్‌ను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో దేవాలయాలు,పుణ్యక్షేత్రాల అభివృద్ధికి సీఎం కెసిఆర్ కట్టుబడి ఉన్నారని, యాదాద్రి, వేములవాడ తరహాలోనే మన్యంకొండ దేవాలయాన్ని సైతం అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. మన్యంకొండలో రూ. 100 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. గతంలో వైభవంగా వెలసిల్లిన కాటన్ మిల్ వెంకటేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి తాము అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. కరెంటు కనెక్షన్ లేక అర్చకులు, వేద పాఠశాల విద్యార్థులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి రాగానే కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే కరెంటును పునరుద్దరించడంతో పాటు బోర్‌వెల్ కూడా వేయించామని తెలిపారు. ఆలయంపోషణ కోసం రూ. 50 లక్షలతో మిని కళ్యాణ మండపం నిర్మిస్తామన్నారు. తద్వారా వివాహాది శుభకార్యాలయాలకు అనువుగా ఉంటుందని తెలిపారు. ఆలయం ప్రధాన రోడ్డు వెంట షాపింగ్ కాంప్లెక్స్ సైతం నిర్మించి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోరమోని నర్సింహులు, ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్, మాజీ మార్కెట్ మాజీ ఛైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, కౌన్సిలర్ కిశోర్, జగన్ మోహనాచారి, రామలింగయ్య, శ్రీకాంత్, దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



బోర్ మోటార్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## గౌడ సంఘం సంక్షేమమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది..

**మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..**

**మంత్రి నిరంజన్‌రెడ్డిని సన్మానించి, కృతజ్ఞతలు తెలిపిన జిల్లా గౌడ సంఘం నాయకులు..**

**వనపర్తి ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త:** గౌడ సంఘం సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర గౌడ సంఘం కన్వీనర్ పలుస రమేష్ గౌడ్, రాష్ట్ర కో కన్వీనర్ సురేష్ గౌడ్,జిల్లాగౌడ సంఘం అధ్యక్షులు బండారు శ్రీనివాస్‌గౌడ్,జిల్లా నాయకులు పలుస కృపానంద్ గౌడ్, కౌన్సిలర్ సుధ మధుసుధన్ గౌడ్, లక్ష్మీ దేవమ్మ ఆధ్వర్యంలో మంత్రి నిరంజన్ రెడ్డి ని కలిసి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలినారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా గౌడ సంక్షేమం కోసం వరాల జల్లు కురించారు. వనపర్తి జిల్లా గౌడ సంఘం నాయకులకు విజ్ఞప్తి మేరకు జిల్లాకేంద్రంలోని పాన్‌గల్ వెళ్లే రోడ్డులో గౌడఉద్యోగుల,విశ్రాంత ఉద్యోగులు, ప్రొఫెషనల్ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.25లక్షలు మంజూరు చేస్తామని, గౌడ కుల దేవత ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం, జిల్లాలోని పేద గౌడ విద్యార్థుల కోసం వసతి గృహ నిర్మాణానికి 2ఎకరాల భూమిని త్వరలో జిల్లా కేంద్రంలోని సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహం ప్రతిష్టాకు అనువైన స్థలం ఆర్థిక సహాయం కేటాయిస్తామని మంత్రి నిరంజన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం నాయకులు 200మంది గౌడ కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు జామ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి పార్థసారథి గౌడ్, ఉద్యోగ సంఘం నాయకులు మనోహర్ గౌడ్, కృష్ణ గౌడ్, ఆర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎలక్ట్రిసిటీ ఏఈ రాజాగౌడ్, ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, మేఘా శ్యామ్ గౌడ్, రవీందర్ గౌడ్, నాగరాజు గౌడ్, నరేందర్ గౌడ్, వినోద్ గౌడ్, మురళీధర్ గౌడ్, రాజేందర్ గౌడ్, శివన్న గౌడ్, రమేష్ గౌడ్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పలుస శ్రీకర్ గౌడ్, నాయకులు పలుస రాఘవేందర్ గౌడ్, రాజేష్ గౌడ్, అనీల్ గౌడ్, కార్తిక్ గౌడ్, పీపీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి నిరంజన్ రెడ్డి ని సన్మానిస్తున్న గౌడ కులస్థులు

## రైతుల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం...

**తెలంగాణలో సీఎం కెసిఆర్ పాలననే ప్రజలకు శ్రీరామరక్ష**

**శ్రీరామ నవమి పండగ సందర్భంగా బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**గద్వాల ప్రతినిధి,మార్చి30 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం బసల్‌చెరువు శ్రీరామనవమి పండగ సందర్భంగా బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యేకు,సర్పంచ్‌లకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. కీ.శే.పులకుర్తి తిరుమల్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో బండలాగుడు పోటీలను మొట్టమొదటిసారిగా పరిచయం చేసిన వ్యక్తి స్వర్గీయులు తిరుమల్‌రెడ్డి అన్నారు. ప్రతి పండగ సందర్భంగా రైతులను ఉత్సాహపరుస్తూ ఆయన జ్ఞాపకార్థంగా గ్రామ గ్రామాలలో రైతు సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేకమైన పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్దిపొందే విధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు. ప్రతిఇంటికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలు అందుతున్నాయని రైతుబంధు, 24గంటల కరెంటు, రైతుభీమా, ఇంటింటి మంచినీళ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నా రు. రైతుల కోసం రైతుసంబరాలను గతంలో లాగానే బండలాగుడు పోటీలు ఈసంవత్సరం కూడా అంగరంగవైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లారైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య,జడ్పీవైస్‌ఛైర్మన్ సరోజమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్,సర్పంచ్ హరిత, బిఆర్ఎస్ పార్టీ నా యకులు రమేష్‌నాయుడు, నరసింహారెడ్డి, జయరాంరెడ్డి, కురుమన్న, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

## కళ్యాణలక్ష్మి పేదింటి బిడ్డలకు ఓ వరం...!

- నిరుపేద మైనార్టీ విద్యార్థులకు, అనాధ విద్యార్థులకు నగదు పారితోషికం
- ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు
- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:**ఈ ప్రాంత ప్రజలను కంటికి రెప్పల కాపాడుకొని ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డలను ఆదుకొని తన ఇంటి మేనమామలాగా ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల పేరిట రూ.1,00,116లను అందించి పేదింటి ఆడబిడ్డలకు భరోసా కల్పించి ఆ కుటుంబాలకు అండగా ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందించారు. మున్సిపాలిటిలో డిగ్రీ చదివిన 53 మంది నిరుపేద మైనార్టీ విద్యార్థులు, 53 మంది అనాధ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు పారితోషికం అందించారు.

**ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు..**

నాగర్‌కరూ్నల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన పేరిట ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాలు, పూలమాలలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని, పదవి ముఖ్యం కాదు ప్రజల సంక్షేమమే ముఖ్యమన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



షాది ముబారక్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న డికె అరుణ

**గద్వాల ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త :** రామాలయం, రాఘవేంద్ర కాలనీలో, 19వ వార్డు శివాంజనేయ గుడిలో నిర్వహించిన సీతారామల కళ్యాణ మహోత్సవంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం క్రిష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్‌రెడ్డి,జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షుడు కబీర్‌దాస్, నరసింహ, కౌన్సిలర్ త్యాగరాజు, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు ఏకాంబర్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంకె సత్యం, బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు ఎంకె ప్రవీణ్, మోహన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న డికె అరుణ

## కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** ఆదిదంపతులు, ఏకపత్రివ్రతుడు,తండ్రి మాట దాటని తనయుడు,పట్టాభిరామ శ్రీ సీతారామచంద్రస్వామి సీతమ్మ వారితో నిర్వహించిన కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా భక్తులకు కనువిందు చేసేలా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి స్వామి వారికి పట్టువస్త్రాలు, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్‌లు తలంబ్రాలు సమర్పించి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలతో భక్త సందో హం చూస్తుండగా శ్రీ సీతారామచంద్రస్వామి మనువును అంగరంగా వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ఆలయాన్ని విద్యుద్ధీపాలతో, మామిడి తోరణా లతో అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.గ్రామస్తులు పాల్గొని కళ్యాణోత్సవంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



పట్టువస్త్రాలు, తలంబ్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే

## రాములోరి కల్యాణ వేడుకల్లో జీఎంఆర్ దంపతులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని రామాంజనేయ ఆలయాల్లో కనుల పండువగా కళ్యాణోత్సవం సాగింది. ఈమేరకు గురువారం మండలంలోని పాలమొల్గర గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మద్దిగట్ల గ్రామంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణంలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



కళ్యాణంలో పాల్గొన్న జీఎంఆర్ దంపతులు

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం..

**పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సుచరిత దంపతులు**

**మక్తల్,మార్చి 30 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీరామలీల మైదానంలో గురువారం ఉదయం సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా భక్తుల కన్నుల పండువగా వేద పండితుల మంత్రోచ్చరన్నలు, మంగళవాయిద్యాలతో కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. మక్తల్ పట్టణంలో వినాయకనగర్ యువత ఆధ్వర్యంలో కళ్యాణోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. మక్తల్ పట్టణ కేంద్రంలో శ్రీ రామలీల మైదానంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి పలువురు భక్తులు స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించగా మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సుచరిత దంపతులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తులకు బాల కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 50 సంవత్సరాలుగా పడమటి ఆంజనేయస్వామి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన కళ్యాణోత్సవానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో అచలపక్ష నాయకులు పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించి కానుకలు చెల్లించారు.



కల్యాణంలో పాల్గొన్న చిట్టెం దంపతులు

## బాధితులకు భరోసా సీఎంఆర్‌ఎఫ్..

**- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త :** ఏదైనా ప్రధాన ఆరోగ్య సమస్యతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భూత్పూరు మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన రాములు అలియాస్ మాస్టర్ సంతోష్ కుమార్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు మంజూరైన రూ.15వేల చెక్కును ఎమ్మెల్యే ఆల గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆల

## పదో తరగతి పరీక్షల దృష్ట్యా భద్రతా చర్యలు:ఎస్పి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 30, ప్రభాతవార్త :** ఏప్రిల్ 3నుంచి ప్రారంభంకానన్న పదో తరగతి పరీక్షల దృష్ట్యా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. ఈమేరకు గురువారం పలు తప్పని సరి సూ చనలతో కూడిన నిబంధనలు అమలు చేయ నున్నట్లు వెల్లడించారు. ఈమేరకు ప్రజలు, విద్యార్థులు పోలీసులకు సహకరించాలనని కోరారు. పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ ఉంటుందని ఇద్దరు కంటే కేంద్రం వద్ద ఎక్కు వగా ఉండొద్దని సూచించారు. కేంద్రం చుట్ట పక్కల అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసివేయా లన్నారు. పరీక్ష నిర్వాహకులు, ఎగ్జామ్ సూపరింటెండెంట్ కూడా కేంద్రంలోనికి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే 100కు దయల్ చేయాలన్నారు.



## వేసవిలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం..

**ఇటిక్యాల,మార్చి 30 ప్రభాతవార్త :** వేసవికాలంలో నిత్యం ప్రజలు ప్రయాణించే ఎర్రవల్లి చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని బహుజన సమాజ్‌వాదిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వేసవి కాలంలో ప్రజలు ఆయా పట్టణాలకు నిత్యం ఎర్రవల్లి చౌరస్తా నుండి ప్రయాణం చేస్తుంటారని ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం పట్ల నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షులు కేశవరావు, ఇంఛార్జి అధ్యక్షులు ఎంజి కృష్ణ, నాయకులు సి. వెంకట్‌రెడ్డి,మణికుమార్, రాంబాబు, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీలో చేరిన పలువురు కార్యకర్తలు..

**పెద్దమందడి,మార్చి 30 ప్రభాతవార్త:** బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో సమక్షంలో ఆయన నివాస గృహంలో వివిధ పార్టీల నుండి పెద్దమందడి మండలం జంగమాయిపల్లి, వనపర్తి మండలం చందాపూర్ గ్రామాలకు చెందిన 50మంది కార్యకర్తలు బొల్లెద్దుల కృష్ణ ముదిరాజ్, సుదర్శన్ శెట్టి నాయకత్వంలో బీఎస్పీ పార్టీ మహనీయుల ఆశయాలకు కట్టుబడి పని చేస్తుందని, ఉద్యోగాలకు రాజీనామా చేసి లక్షల రూపాయల జీతం వదులుకొని ప్రజాసేవకు అంకితమైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు చెన్నరాములు ముదిరాజ్ ల త్యాగానికి, నిస్వార్థానికి, పని విధానికి ఆకర్షితులై బీఎస్పీలో చేరామని వారు తెలిపారు. బీఎస్పీ పార్టీని బలోపేతం చేయడానికి కృషిచేసి వనపర్తి నియోజకవర్గంలో చెన్నరాములు అత్యధిక మెజీరిటీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెన్నయరాజు ముదిరాజ్ మాట్లాడుతూ సమాజ సంక్షేమం కోసం బీఎస్పీలో చేరి అన్యాయం, అక్రమాలు లేని బహుజన రాజ్యాధికారం సాధిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ, జిల్లా ఇంచార్జి గణపురం కృష్ణ, జిల్లా కార్యదర్శి మొల్గర తిరుమలేశ్, అసెంబ్లీ అధ్యక్షుడు గట్టు మన్నెం, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ బి. కృష్ణ

**కోయిల్‌కొండ,మార్చి 30 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్ కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో ఎస్‌బిహెచ్ బ్యాంకు దగ్గరగల శ్రీ బాలాజీ రోలింగ్ షెటర్స్ నిర్వాహకులు శ్రీకాంత్‌గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామసర్పంచ్ బి. కృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన శ్రీ బాలాజీ రోలింగ్ షట్టర్స్ నిర్వాహకులైన శ్రీకాంత్‌గౌడ్‌ను ఈసందర్భంగా అభినందించారు. బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కృష్ణగౌడ్, కార్తీక్‌గౌడ్, రమేష్‌గౌడ్, వినోద్‌కుమార్, వెంకటేష్, భరత్, గుమ్మడి శ్రీనివాసులు, గణేష్,పాండు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయాభివృద్ధికి విరాళం ...

**వెల్దండ,మార్చి 30, ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో వెలిసిన పాత ఊరి ఆంజనేయస్వామి దేవాలయాభివృద్ధి పనులకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గురువారం ఆలయ నిర్వాహకులకు రూ.50వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కాయితీ చంద్రారెడ్డి, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి, గ్రామస్తులు సుధాకర్‌రెడ్డి, జయంత్‌రెడ్డి, రామస్వామిగౌడ్, భూపాల్‌రెడ్డి, చక్రవర్తిగౌడ్, భూపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌చారి, వెంకటేష్‌యాదవ్, శంకర్‌నాయక్, యాదగిరి, హరిప్రసాద్‌గౌడ్, రమేష్, రాథోడ్ తదితరులు ఉన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో రూ. 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మండల కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణాలు గ్రామ పంచాయతీ భవనాలు ఏర్పాటు చేసిన, వైకుంఠ ద్వారాలు దంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనం, రైతుల వేదిక భవనం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాలలో గతంలో కన్నా ఇప్పుడు అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో పట్టణాలకు ధీటుగా గ్రామాలను తీర్చిదిద్దామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంత్ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బజారి, రాము, కురుమన్న,నాయకులు,కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న ఎపీఎం

## కృష్ణయ్యను పరామర్శించిన జెడ్పీ వైస్ చైర్మన్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** విధులు ముగించుకొని ఇంటికి వస్తున్న తరుణంలో వెల్దండ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎపీఎం కృష్ణయ్యను జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలను అందించారు. బాధితుడు ఎపీఎం కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం..



బహ్మగిరి దేవాలయంలో కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రముకులు



చెదురుపల్లిలో కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్



మన్యంకొండలో అమ్మవారి మంగళసూత్రాన్ని చూయిస్తున్న పురోహితులు

**వెల్దండ,మార్చి 30(ప్రభాతవార్త:**శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆలయాల వద్ద శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని వేదమంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బుధవార్‌పేట్ ఆంజనేయస్వామి దేవాలయంలో పూరి బాలరాజు ఆధ్వర్యంలో బ్రహ్మగిరి దేవాలయంలో మిర్యాల రాజయ్యపద్మమ్మ దంపతులు, ఆంజనేయస్వామి దేవాలయంలో కళ్యాణోత్సవ వేడుకలను నిర్వహించారు. కళ్యాణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామంలో నిర్వహించి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. కార్యక్రమంలో నాయకులు చిందం కృష్ణయ్య, చంద్రమోహన్‌రెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, మోతిలాల్‌నాయక్, పెద్ది రామకృష్ణ, మట్ట వెంకటయ్యగౌడ్, శ్రీశైలం, కిషన్‌రావు, కృష్ణ ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, శేఖర్, పుల్లయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తి, మార్చి 30, ప్రభాతవార్త:**శ్రీరామనవమి సందర్భంగా వాడ వాడన లోక రక్షకుడు లోక కళ్యాణార్థం సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం యందు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో రాముల వారి తరుపున మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధనరెడ్డి లు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యా ణోత్సవాన్ని జరిపించారు. కళ్యాణోత్సవ మహోత్సవం ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో హిందు సంప్రదాయాన్ని కొనసాగించే విధంగా రాను న్న తరాలకు పెళ్లి అంటే తెలుసే విధంగా మూడు మూళ్ళ, ఏడడు గుల బంధంతో కలిసి ఉండాలనే కారణంతో శ్రీ సీతారాముల కళ్యా ణోత్సవాన్ని ప్రతి ఏటా శ్రీ రామమనవమి రోజు మధ్యాహ్నం 12గం టల సమయంలో నిర్వహిస్తూ శ్రీ సీతారాములను ఆదర్శంగా తీసు కొని ప్రతి దంపతులు కలకలం సంతోషంగా ఉండాలంటూ కళ్యాణో త్సవం నిర్వహిస్తుంటారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలునాయక్, నూనెయాదమ్మ శ్రీనివాసులు, మంజుల రాఘవేందర్, నరేంద ర్‌రెడ్డి, శ్రీరాములుగౌడ్, బృంగి ప్రవీణ్, రాంచందర్‌సింగ్, చింతల వెంకట్‌రెడ్డి, దుర్గప్రసాద్, గిరిధర్‌రెడ్డి, రాజేందర్, నర్సింహ్మ, నారాయణ, రుక్కులు, వంశీ, హరీష్ తదితరులు ఉన్నారు.

**దేవరకద్ర,మార్చి 30 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం శ్రీరామనవమి సందర్భంగా స్వామి వారి కళ్యాణమహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది శ్రీరామనవమి రోజు స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండులా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న హనుమద్దాసుల మండపం వరకు స్వామి వారిని పల్లకిలో తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని సాంప్రదాయరీతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పురోహితుల వేధమంత్రాల మధ్య అమ్మవారి మంగళసూత్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అమ్మవారి ఈ కళ్యాణ ధారణ తిలకించి భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. భక్తుల హరినామస్మరణతో కళ్యాణమహోత్సవం జరిగే ప్రాంతం మారు మోగింది.అలాగే ఆచారం ప్రకారం స్వామి దంపతుల తలంబ్రాల ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి దంపతులకు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిధ పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**-అలంకరణలో దర్శనమిచ్చిన స్వామిదంపతులు..**

మన్యంకొండలో కళ్యాణమహోత్సవం సందర్భంగా స్వామి దంపతులు దేవస్థానం ఆవరణలో ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామి దంపతులను అలంకరించారు. ఆ కార్యక్రమాన్ని కనులారా తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు,ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణ రెడ్డి,తేజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కెటిదొడ్డి గ్రామంలో సీతారాముల కళ్యాణ వేడుకలు**

**కెటిదొడ్డి,మార్చి 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో మొట్టమొదటి సారి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీరామ నవమిని పురస్కరించుకుని గ్రామ ప్రజల తరపున ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదా నిర్వహించారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, గ్రామ సర్పంచ్ పావని,ఎంపిటిసి భీమన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, రాఘవ, గోపాల్, పెద్దలు కె. విష్ణుచిత్తుడు, యుగంధర్‌గౌడ్ వీరేష్, కొండయ్య, ఆర్. వీరన్న, నర్సింహులు, హెచ్ వీరేష్, యువకులు రామకృష్ణ, శ్రీకాంత్, గోపాల్, వీరన్న, మహిళలు, యూత్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం**

**మూసపేట,మార్చి 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు సంకల్‌మద్ది, నిజలాపూర్, తుంకిలీపూర్,వేముల, జానపేట, కొమ్మిరెడ్డిపల్లి, చక్రపూర్, పోల్కంపల్లి, దాసరిపల్లి తదితర గ్రామాల్లో గురువారం అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అంతకు ముందు సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా దేవాలయాల దగ్గర ఏర్పాటు చేస్తున్న పెళ్లి పందిళ్ల దగ్గరికి తీసుకువచ్చి ఘనంగా సీతారాము కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణం చూడడానికి గ్రామాల్లో వందలాదిగా భక్తులు తరలివచ్చి సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. దేవాలయాలను దీపాలతో ముస్తాబు చేశారు. అనంతరం ఆయా దేవాలయాల దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం జరుపుకున్న గ్రామస్తులు**

**గద్వాల ప్రతినిధి,మార్చి 30 ప్రభాతవార్త :** పార్చర్ల గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆంజనేయస్వామి అర్చకులు వామనాచారి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సీతారాముల కళ్యాణోత్సవం సీతారాముల చరిత్ర క్షుణ్ణంగా వివరించారు. శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యానం ఘనంగా, అంగరంగ వైభవంగా, వేదమంత్రోచ్చరణల మధ్య జరిగింది. కార్యక్రమంలో పారుచర్ల చిన్నపాడు, సోంపురం, గ్రామాల ప్రజలు నటరాజ్ యూత్ భక్తులు పాల్గొన్నారు.

**అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం..**

**అమరచింత,మార్చి 30 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపల్ కేంద్రంలోని శ్రీరామాలయ దేవాలయంలో గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవం అర్చకుల వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అలాగే సీతారాముల కళ్యాణానికి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి పంపిన ముత్యాన తలంబ్రాలను ఆయన తరుపున టీడీపీ మండల అధ్యక్షుడు మోదీ మనోహరాజు దేవాలయ ధర్మకమిటీకి అప్పగించారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ పేదసాయిచంద్ స్వామి వారి పట్టువస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. రాములోరి కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టణంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి వారి కళ్యాణానికి పీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు వర్కటం జగన్నాథ రెడ్డి, బీజేపీ నాయకులు మేర్వరాజు, నిర్వాహకులు కొంకరి భాస్కర్, తాటికొండ రమేష్, మోది మనోహర్ రాజు, జాల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**బీచుపల్లిలో వైభవంగా సీతారాముల కళ్యాణం**

**ఇటిక్యాల,మార్చి 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి పండగ సందర్భంగా గురువారం అర్చక బృందం వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కోదండ రామాలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా తిలకించేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలోని చుట్టు పక్క పరిధిలోని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నులారా తిలకించిభక్తులు స్వామివారి కృపను పొందారు.సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయ ఆవరణలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించారు. ఆలయ కమిటి పెద్దలు సీతారాంరెడ్డి, ఆలయ మేనేజర్ సురేంద్రరాజు ఆధ్వర్యంలో కళ్యాణోత్సవములో పాల్గొన్న భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాక మండల పరిధిలోని ఇటిక్యాల, ఉదండాపురం, షాబాద్ తదితర గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అంతేకాక మండల పరిధిలోని ఊరూరా ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో ఉమ్మడి మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,పదవ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, మాజీ ఎంపిటిసి నాగబలమి తదితరులు పాల్గొన్నారు.

**అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం**

**లింగాల,మార్చి 30 ప్రభాతవార్త :** కళ్యాణం కమనీయ ఆనందదాయంగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం అశేష భక్తుల మధ్య మంగళవాయిద్యాలతో అర్చకుల విశేష పూజలతో స్వామివారి కళ్యాణం ప్రధాన అర్చకులు రామాచార్యులు, సుదర్శనచార్యుల సమక్షంలో స్వామి కళ్యాణం జరిగింది. గురువారం మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకలకు గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గురువారం తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు భక్తుల కోలాహటం, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారిని ఊరేగింపుగా తీసుకువచ్చి కళ్యాణ మండప ప్రాంగణానికి తీసుకువచ్చారు. మేళతాళాలతో స్వామి వారికి శ్రీకోదండ రామాలయ కమిటి వారు పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణ పీఠంపై ఉత్సవమూర్తులను ఉంచి రామయ్య గుణగణాలు, సీతమ్మ అణకువ, అంద చందాలను వర్ణించారు. ఆలయ క్షేత్ర ప్రాశస్త్యం, కళ్యాణ మహోత్సవ విశిష్టతను తెలియజేశారు. అభిజిత్ ముహూర్తాన అర్చకులు సీతారాముల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచారు. శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షులు బళ్ళారి నాగేశ్వర్ భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. భక్తులకు దాతలు కి.శే. బెస్త జంగయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు వనపర్తి డిఎంహెచ్ఓ లింగాల వాసి అల్లె శ్రీనివాసులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామాలయ కమిటి అధ్యక్షులు బళ్లారి నాగేశ్వర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం గ్రామంలోని పెద్దలు, గ్రామస్తులు కలిసి ప్రతిఒక్కరు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేసి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు రావాలని కోరారు. వారం రోజుల పాటు ఈ జాతర ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి, వసుమతి, మల్లేష్, ఎల్లేష్, పోలా శ్రీనివాసులు, కొత్త రామకృష్ణ, ప్రభుత్వఉద్యోగులు,వ్యాపారస్తులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు



అమ్మవారి మెడలో తాళి వేస్తున్న అర్చకులు



కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు



సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



పాల్గొన్న మహిళలు, యువకులు



సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



పట్టువస్త్రసాల ఊరేగింపులో

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ వేదసాయి చంద్



సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్తున్న దృశ్యం



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



సీతమ్మవారి తాళి చూయిస్తున్న ప్రధాన అర్చకులు సుదర్శనాచార్యులు



## ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించిన ఎమ్మెల్యే


ఆయిల్ పామ్ తోటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి

**కొత్తకోట, మార్చి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పామాపురం గ్రామంలో రవీందర్‌రెడ్డి అనే రైతుకు చెందిన ఆయిల్ ఫామ్ తోటను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం పరిశీలించారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటలు సాగుచేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చు అని, ప్రత్యామ్నయ పంటలపై రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. కొత్త వంగడాలను శాస్త్రవేత్తలు సృష్టించారని, నూతన వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ రసాయన ఎరువులు తగ్గించుకోవాలని, సేంద్రియ ఎరువులువాడాలని అన్నారు. ఆయిల్ ఫామ్‌కు విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని, డిమాండ్ కు తగ్గ పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే మామిడి తోటను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, సింగిల్విండో చైర్మె న్ వాసు దేవారెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, మండల సర్పంచుల సంఘనఅధ్యక్షుడు శ్రీను, ఉమ్మడి జిల్లాఅధికార ప్రతినిధి ప్రశాంత్ అధికారులు పాల్గొన్నారు.

## వాసవిమాత అలయంలో సర్పంచ్ పూజలు



**దేవరకద్ర, మార్చి 30 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవిమాత అలయంలో గురువారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ విజయలక్ష్మీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా దేవస్థానానికి వచ్చిన సందర్బంగా ఆమెను ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. పూజారి హరిశంకర శర్మ అమెపై అక్షింతలు చల్లి ఆశిర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో దేవ స్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, మంజుల, దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్థానిక శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, కురుయవాడలోనున్న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాలలో కూడ సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంబేద్కర్ పూలే సందేశ్ బైక్ యాత్ర..

### జయప్రదం చేయాలని కరపత్రాల విడుదల


బైక్ యాత్ర కరపత్రాలను విడుదల చేస్తున్న కెవిపిఎస్ జిల్లా నాయకులు

**వనపర్తి టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:** ఏప్రిల్ నెల మహనీయుల మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగే అంబేద్కర్ పూలే సందేశ్ యాత్రలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాద కృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ యాత్రలో రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ప్రభుత్వ రంగాన్ని రిజర్వేషన్‌లను కాపాడుకోవాలని, మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని దళితులకు, బడుగు బలహీన వర్గాలకు తెలియజేసి చైతన్యంచేయడం కోసంఈ యాత్రలను చేపడుతున్నామని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛహరించబడుతున్నఅంబేద్కర్ రాసిన రాజ్యాం గం స్థానంలో మనువాద ప్రాచీన రాజ్యాంగాన్ని అమలు చేయాలని, కేంద్రంలోని పాలకులు ప్రయత్నం చేస్తున్నారని ఇది దళిత, బడుగు బలహీనవర్గాలకు పెనుప్రమాదం అని దాన్ని నివారించడం అందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. గురువారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో దానికి సంబందించిన కరపత్రాలను విడుదల చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లాఉపాధ్యక్షుడు గంధంగట్టన్న, జిల్లా నాయకులు బీసన్న, పాల్గొన్నారు.

## ముత్యాల తలంబ్రాలు సమర్పించిన 27వ వార్డు కౌన్సిలర్ దంపతులు



**వనపర్తి టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని 27వ వార్డులోని శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమని వాసంతిల తరుపున స్వామి వారికి ముత్యాల తలంద్రాలు 27వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి, రామన్ గౌడ్ దంప తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, యువ నాయకులు, శివగౌడ్, వినోద్‌గౌడ్, మహేష్‌చారి, శివ సాగర్, ఆలయ కమిటీ అధ్యక్షుడువిశ్వనాధం, ఆలయ కమిటీసభ్యులు, భక్తులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు



**ఖిల్లాఘణపురం, మార్చి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం రాళ్ల కృష్ణయ్య మాట్లాడుతూ వేసవికాలం ప్రయాణికులు మంచి నీటి కోసం ఇబ్బంది కలగకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త గోపాల్, చిన్న ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య, ప్రవీణ్, నాగరాజు, బాలగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా ఇసుక రవాణా..ప్రభుత్వ ఆదాయానికి గండి



**వీపనగండ్ల, మార్చి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూముకుంట వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్‌లను జిల్లా కేంద్రం నుండి వచ్చిన స్పెషల్ టీం అంజ ద్ అలీ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గురువారం పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. టీఎస్ 31 3025, టీఎస్ 06 యుబీ 1487, టీఎస్ 31 0606, టీఎస్ 32 టీ 7302, టీఎస్ 32 ఈ 1979 నెంబర్ల పై రిజిస్ట్రే షన్ గల 5 ట్రాక్టర్లను, టీఎస్ 326105, టీఎస్31 బి 1823 రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగిన రెండు జేసీబీ లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. విచ్చల విడిగా ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి, పగలు సమయంలో ఇసుకను తరలిస్తూ ప్రభుత్వానికి బారీగా నష్టం వాటిల్లేట్టుగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుకను ఎన్ని ట్రిప్పులకైతే అనుమతులు తీసుకున్నారో వాటికన్నా ఎక్కువ ట్రిప్పులను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అంటున్నారు. దీనిపై ఎస్సై రామన్ గౌడ్ ను వివరణ కోరగా ఇకపై ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

# శ్రీసీతారాముల కల్యాణ వైభోగమే..

### -ఘనంగా శ్రీరామనవమి వేడుకలు - భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**దేవరకద్ర, మార్చి 30 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో గురువారం శ్రీరామనవమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీంతో మండలంలోని రామాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిలాడాయి. సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవానికి ఆయా గ్రామాలలో అధికసంఖ్యలో హాజరయ్యారు. ముహూర్తానికి వేళ అయింది. జిల్లాలోని ప్రధాన దేవాలయాలతో ఈ పవిత్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతి ఏడాది జిల్లాలోని రామాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాలలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణమహోత్సవాలను అత్యంథ ఘనంగా నిర్వహిస్తారు.

**దేవరకద్రలో:** దేవరకద్రలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా దేవస్థానం ముందు వేసిన పచ్చని పందిరిలో స్వామి వారి కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధికసంఖ్యలో హాజరయ్యారు. అలాగే స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కూడ పూజారి హరిశంకరశర్మ అధ్వంర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. అలాగే కురుమవాడలో కూడ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పుట్టపల్లిలో పూజారి మఠం సురేశ్ స్వామి అధ్వర్యంలో ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే కౌకుంట్లలో కూడ పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సామాజిక వేత్త అబ్దుల్ జాంగీర్‌తో పాటు సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, యంపీటీసీ కిష్టన్న, తుమ్మల శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జీన్గరాలలోసర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి దంపతులు, పాండురంగారెడ్డి దంపతులు భాస్కర్‌రెడ్డి, యంపీటీసీ తిరుపతయ్యల అధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. అలాగే గోపన్‌పల్లి తదితర గ్రామాలలో కూడ ఈ వేడుకలను నిర్వహించారు.

**చిన్నరాజమూర్‌లో:** జిల్లాలోని ప్రధాన దేవాలయాలలో ఒకటైన దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం శ్రీరామనవమి వేడుకల సందర్బంగా సీతారాములు కళ్యాణమహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఈ వేడుకలను అత్యంథ ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. దేవస్థానం ముందు వేసిన ప్రత్యేక పందిరిలో ఈవేడుకను కన్నుల పండువలా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుండి కొన్ని వేల మంది భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్బంగా సాంప్రదాయరీతిలో పురోహితుల వేదమంత్రాలు, సన్నాయివాయిద్యాలు, భక్తుల హరినమశ్చరణల మద్య సీతాదేవి మంగళసూత్ర ధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. తలంబ్రాల ఘట్టాన్ని కూడ నిర్వహించారు. అలాగే సుప్రభాతం, పునర్వసు సక్షత్రం సందర్బంగా సీతారామస్వామి తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఆర్. గోపాలచారి, వ్యవస్థాపక అర్చకులు భీమాచారి, రామాచారి, రాఘవేంద్రాచారి, హనుమేస్‌చారి, పరిమళాచారి, మేనేజర్ ప్రసాద్‌లతో పాటు భక్తులు పాల్గొన్నారు.

**ధరూర్, మార్చి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్బంగా సీతారాము కళ్యాణ వేడుకలలో మార్లబీడు, బూరెడ్డిపల్లి, ధరూర్ గ్రామాలలో దేవాలయాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకలలో ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామనవమి హిందువులకు ఒకముఖ్యమైన పండగని శ్రీరాముడు వసంత ఋతువులో చైత్రశుద్ధ నవమి, నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడని ఆ మహనీయుని జన్మదాన్ని ప్రజలు పండువగా జరుపుకుంటారని తండ్రి మాటను జవదాటని వాడు నిత్యము సత్యము పలికేవాడు అన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, సర్పంచ్ పద్మమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**జాంపల్లిలో:** మండల పరిధిలోని జాంపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కళ్యాణానికి ముందు గ్రామ పుర వీధుల్లో పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి పద్మవెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతాసుఖశాంతులతో ఉండేలా ఆశీర్వదించాలనిఆ దేవున్ని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గణపతి, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘణపురం, మార్చి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కుమ్మరి వీధి ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని రాములోరి కళ్యాణం కడురమనీయంగా సీతారాముల కళ్యాణ కమిటీ సభ్యులు నిర్వహించారు. జల్లాఘణపురంలోని కుమ్మరి గేరి ఆంజనేయ స్వామి ఆలయంలో రెండు రోజుల పాటు సీతారాముల పెళ్లి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి వీధి దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సింగిల్ విండో డైరెక్టర్ కృష్ణయ్యగౌడ్, మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ గోడుగు సత్యం, బీఆర్ఎస్ పార్టీ కార్మికశాఖ జిల్లా అధ్యక్షుడు విక్రమ్, మాజీ ఉపసర్పంచ్ బుచ్చి బాబుగౌడ్, రవీందర్‌రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల, మార్చి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో శ్రీరామ ఆంజనేయ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో కాటమోని తిరుపతమ్మ కాటమోని కృష్ణయ్యగౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ అభివృద్ధికి రూ.10,116 లు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

**కొత్తకోట, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలో సీతారాముల కళ్యాణం గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాఘవేంద్ర కళ్యాణ మండపం, కోట్ల ఆంజనేయ స్వామి, కనిమెట్ట గ్రామంలో ఎంపీపీ గుంత మౌనిక, సంకిరెడ్డిపల్లి గ్రామంలో డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్ రెడ్డి లు సీతారాముల కళ్యాణంలో పాల్గొని స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పోశారు. ఆయా గ్రామాల్లో అన్నదానకార్యక్రమం నిర్వహించారు. పామాపురం గ్రామంలో ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ వామన్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్ రెడ్డి, సీడీసీ చైర్మెన్ చెన్నకేశవ రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ విశేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**వంగూరు, మార్చి 30, ప్రభాతవార్త:** ఆదిదంపతులు, ఏకప్రతివ్రతుడు, తండ్రి మాట దాటని తనయుడు, పట్టాభిరామ శ్రీ సీతారామచంద్రస్వామి సీతమ్మ వారితో నిర్వహించిన కళ్యాణోత్సవం అంగరంగా వైభవంగా భక్తులకు కనువిందు చేసేలా నిర్వహించారు. వంగూరు మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత ఆలయ సన్నిధిలో ఆలయ చైర్మన్ వెంకట స్వామి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించగా కళ్యాణోత్సవంలో సర్పంచ్ అక్కి లావణ్య ఎల్లగౌడ్ దంపతులు, ఉప సర్పంచ్ నర్మద జనార్ధన్ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంగళ వాయిద్యాలతో భక్త సందోహం చూస్తుండగా శ్రీ సీతారామచంద్రస్వామి మనువును అంగరంగా వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ఆలయాన్ని విద్యుద్దీపాలతో, మామిడి తోరణాలతో అలంకరించారు. డీసీసీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణసీతారాముల వారి కళ్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులుతదితరులు ఉన్నారు.

**అడ్డాకుల, మార్చి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందూరు గ్రామ శివారులో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర సీతారామ కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా అంగ రంగ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సౌకర్యాలు ఆలయ కమిటీ సభ్యులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీకాంత్, మండల అధ్యక్షుడు టి.శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మహ్మదాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలోని మహ్మదాబాద్ చౌదర్‌పల్లి, కుచ్చమీది తండాలో గ్రామాలలోని రామాలయంలో శ్రీరామ నవమి సందర్బంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తనవంతు విరాళంగా రూ.10 వేలను డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి మండలంలోని గాది ర్యాల్ గేట్ సమీపంలో ఉన్న రామాలయం దేవాలయంలో రాములవారి కళ్యాణం గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం వేళల్లో ఎడ్లమంద తెలుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.


శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి


స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు


పుట్టపల్లిలో సీతారాముల కళ్యాణమహోత్సవం


జీన్గరాలలో సీతారాముల కల్యాణ ఘట్టం


కౌకుంట్ల, చిన్నరాజమూర్‌లో సీతారాముల కళ్యాణమహోత్సవం


శ్రీరామ నవమి వేడుకల్లో జడ్పీటిసి


స్వామి వారి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు


కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


భజనలు చేస్తూ ఊరేగిస్తున్న భక్తులు


శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

## మానసిక వికలాంగులకు ఉచిత భోజన కార్యక్రమం ప్రారంభం


వృద్ధులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:** వనపర్తి పట్ట ణంలోని మానసిక విక లాంగులకు మాధవ సేవ పేరుతో ప్రతి రోజు రెండు పూటలా భోజన కార్య క్రమం డా. బీచుపల్లి స్మారక సమితి, చేయూత ఆశ్రమం సంయుక్త ఆధ్వ ర్యంలో ప్రతి రోజు పట్టణంలో ఉన్న మానసిక వికలాంగుల భోజన విత రణ ఉంటుంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి వచ్చిన పెద్దలు నగ రం మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ చేయూ త ఆశ్రమ నిర్వాహకులు విట్ట శ్రీనివాసులు, చంద్రాయుడు సాగర్, వల్లభ దాస్ స్మారక సమితి కోశాధికారిమదనాగులరాఘవేందర్, సభ్యులు తీర్ధా జి, బీఆర్ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ మండల కురుమూర్తి, సేవా ప్రముఖ్ బొడ్డుపల్లి యుగంధర్, నగర కార్యవాహ కొండా చంద్రాశేఖర్, నగర ప్రచా రక్ చంద్రనీల్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు రావుల చేయూత


నాయిబ్రాహ్మణులకు ఆర్థిక సాయం చేస్తున్న టీడీపీ నాయకులు

**వనపర్తి టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం నాయి బ్రాహ్మణులకు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. వనపర్తి పట్టణ నాయిబ్రాహ్మణులకు ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని రావుల ఆర్థిక సహాయం చేయడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని రాంనగర్ రామాలయదేవాలయంలో రావుల పంపిన రూ.10 వేలు, రాంనగర్ కాలనీ టీడీపీ నాయకులు ఆవుల శ్రీనివాసులు చేతుల మీదుగా నాయి బ్రాహ్మణులకు అందించారు. భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయడానికి రావుల ఆర్థిక సహాయం అందించడంతో నాయి బ్రాహ్మణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రావుల నేరుగా ఫోన్ చేసి నాయిబ్రాహ్మణులతో మాట్లాడి వారికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఏర్పుల రవి యాదవ్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టీడీపీ గౌస్, ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యదర్శి నందిమల్ల రమేష్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిరి, టీడీపీ సీనియర్ నాయకులు కాగితాల లచ్చన్న, మహ్మద్ ఖాదర్, ఆటో యూనియన్ టీయుసి. ఆటో యూనియన్ కార్మిక నాయకుడు కొత్త గొల్లశంకర్ యాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ టీడీపీ కార్యకర్తగా ఎండి గౌస్


నారా చంద్రబాబు నాయుడు, బాలకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఎండి గౌస్

**వనపర్తి టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్య కర్తగా ఎండి గౌస్ ను ఎంపిక చేసి టీడీపీ పార్టీ ఘనంగా సన్మానించింది. తెలుగు దేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఎండి గౌస్‌ను ఉత్తమ కార్యకర్తగా గుర్తించిన పార్టీ బుధవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఎండి గౌస్‌ను శాలువాతో సన్మానించి, మెమొంటో అందజేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ సీనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యుడిగా ఎండి గౌస్ పార్టీకి ఎనలేని కృషి చేశాడని, ఇటీవల నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో పార్టీ సభ్యత్వాలను చురుకుగా చేయించినందుకు గాను గౌస్ కు ఈ అరుదైన గౌరవం దక్కిందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు బొలమోని రాములు సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఈ గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉందని అందుకుకారణమైన నారా చంద్రబాబు నాయుడు, నందమూరిబాలకృష్ణ, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బి.రాములు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ (ఎంఎల్ ప్రజాపంథా) పార్టీలో చేరిక


పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన నాసిర్ సిపిఐ(ఎంఎల్ ప్రజాపంథా)లో నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న భగత్‌సింగ్ భవన్‌లో బి.రాము ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా పేదల పక్షాన నిలబడి మాట్లాడే పరిస్థితి లేదు. అన్ని రాజకీయ పార్టీలు కార్పోరేట్లకు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్నాయని అన్నారు. నేడు దేశంలో దళిత మైనార్టీ పేద వర్గాలపై విపరీతమైన దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ క్రమంలో నారాయణపేట తదితర ప్రాంతాల్లో పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐఎంఎల్ ప్రజాపంథాపార్టీ నియమ నిబంధనలు, సిద్ధాంతాలు, లచ్చిల మా వంతుగా పేదల పక్షాన నిలబడేందుకు ఈ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాపంథా పార్టీ టౌన్ కార్యదర్శి కించి నారాయణ, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశినాథ్, అడ్వకేట్ కాళేశ్వర్, టౌన్ సహాయ కార్యదర్శి అంజి, పార్టీ మండల కార్యదర్శి నరసింహ, టౌన్ నాయకులు శివాజీ, సాదిక్, రామకృష్ణ, రెడ్డప్ప, సలీం, లాలూప్రసాద్, మంజూర్, సతీష్, దేవేందర్, నర్సి ంగ్, సునిత, మంజుల, చంద్రకళ పాల్గొన్నారు.

## హోలియా దాసరులకు షెడ్లు నిర్మించి ఇవ్వాలి


రోడ్డు పక్కన చిరువ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులు

**మక్తల్, మార్చి 30 ప్రభాతవార్త:** మున్సిపాల్టీ పరిధిలో స్థానిక రహదారిలో చిరు వ్యాపారం చేసుకుంటూ దుర్భర జీవితం సాగిస్తున్న హోలియా దాసరులకు ప్రభుత్వం షెడ్లు నిర్మించి ఆదుకోవాలని నారాయణపేట జిల్లా హోలియా దాసర్ల సంఘం అధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హోలియా దాసర్లను ఆదుకుంటామని హామీఇచ్చి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నిరుపేదలకు భూమిని పంపిణీ చేస్తామని గతంలో హామీ ఇచ్చారని ఆ డిమాండ్ నెరవేర్చాలని కోరారు. దీంతో పాటు దళితబంధు పథకంలో భాగంగా హోలియా దాసర్లకు సైతం వర్తింపజేయాలని కోరారు.

## ఘనంగా ఆంజనేయస్వామి బిందెసేవ



**దేవరకద్ర, మార్చి30 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం పుట్టపల్లిలో గురువారం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం బిందె సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి సప్తాహ మహోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో గ్రామస్థులు ఈ పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్బంగా గ్రామ శివారులోనున్న వ్యవసాయ బావినుండి జలాన్ని ఊరేగింపుగా దేవస్థానం వద్దకు తీసుకవచ్చారు. అనంతరం స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. వేడుక సందర్బంగా స్వామి వారి మూలవిరాట్‌ను సింధూరం, 10008 తమలపాకులతో సర్వాంగసుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్లు వేయడంలో ప్రభుత్వం విఫలం



ధర్మాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డును పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అమరచింత, మార్చి 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తామని చెప్పిన అమరచింత మండలంలోని మస్తీపూర్ నుండి జూరాల ప్రాజెక్ట్, నందిమల్ల, ధర్మాపూర్ గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆయా గ్రామాలకు రోడ్లు వేయాలని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని ధర్మాపూర్ రోడ్డును పరిశీలించారు. ఆయా గ్రామాలకు రోడ్లు వేయాలని అనేకసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని రోడ్లు బాలేనందున అనేక గ్రామాల ప్రజలకు ప్రమాదాలకు గురవుతున్నారని ఇప్పటికైనా ఎమ్మెల్యే దృష్టి సారించి ఆయా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.జిమహిందర్ రెడ్డి, అరుణ్‌కుమార్, పి.విష్ణు, శ్యామ్, ప్రకాశం, హనుమంతు నాయక్, పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో మాజీ మంత్రి



**వీపనగండ్ల, మార్చి 30 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమి వైభవంగా జరుపుకున్నారు. సీతారాముల కళ్యాణం చూడడానికి చాలామంది భక్తులు కళ్యాణానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను చూడడానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయాల దగ్గర అన్నదాన కార్యదక్రమం చేయడం జరిగింది.

## శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి



మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్, మార్చి 30 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని మర్రికుంటలో శ్రీసీతారాముల కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారాముల వారిని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్య ఆర్థిక విద్య సకల రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మర్రికుంట పెద్దలు చీర్లజనార్దన్ సాగర్, ఆంజనేయులు కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ మంత్రి చిన్నారెడ్డిని, కోట్ల రవిని, కదిరె రాముడులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కృష్ణబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్దన్ సాగర్, మన్నెంకొండ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దివాకర్, విద్యార్థి విభాగం జిల్లాఅధ్యక్షుడు రోహిత్, గోపాలపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రవీణ్‌రెడ్డి, నరసింహా, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు ఆంజనేయులు, విద్యార్థి విభాగం నాయకులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కందూరు శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయానికి రూ.లక్ష విరాళం



రూ.లక్ష చెక్కును అందజేస్తున్న మల్లికార్జున్ గౌడ్

**అడ్డాకుల, మార్చి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందూరు గ్రామ శివారులో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకందూరు రామలింగేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారానికి ఇత్తడితో తొడుగు చేయడానికి గాను పుప్పలి వెంకట రాములుగౌడ్ కుమారుడు మల్లికార్జున్ గౌడ్ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యనారాయణస్వామి కాలనీ ఏర్పాటు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలోని కల్వకుర్తి రోడ్డులో ఉన్న కాలనీకి గురువారం స్థానిక కాలనీ వాసులు సమావేశం ఏర్పాటు చేసుకుని సత్యనారాయణ స్వామి కాలనీగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులుఅందరూ ఒక కమిటీగా ఏర్పడి అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎం. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్‌గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసులు తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ కాలనీ అభివృద్ధికి పాటుపడతామన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులు శ్రీకాంత్, కోశాధికారి నవ్యనాయక్, ప్రచార కార్యదర్శి బాలుగౌడ్, సాంస్కృతిక కార్యదర్శి రాజు, కాలనీ వాసులు మోహన్‌రెడ్డి, కృష్ణనాయక్, యాదయ్య, నరెందర్, వెంకట్‌రెడ్డి, హరిప్రసాద్, నాగరాజుగౌడ్, గిరిగౌడ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**గండీడ్, మార్చి 30 ప్రభాతవార్త:** మంల పరిధిలోని సాలార్‌నగర్ గ్రామానికి చెందిన బంటు రాజమ్మ గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న డిసిసిబి ఛైర్మన్ మనోహర్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో వారి అనుచరులతో కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం నిమిత్తం రూ. 5000ల ఆర్థిక సహాయాన్ని బిఎంఆర్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు.

## మట్టిరోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



మట్టి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

**గండీడ్, మార్చి 30 ప్రభాతవార్త:** గండీడ్ మండలం వెన్నచెడ్ గ్రామ నుంచి చేపట్టనున్న మట్టి రోడ్డును సిడిపి ద్వారా ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. రూ.10లక్షలతో ప్రారంభించనున్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి మాచా రం శ్రీనివాస్‌రెడ్డి, మాధవిరాజ్ కుమార్‌రెడ్డి ఎంపిపి, ఈశ్వరయ్యగౌడ్ విఎంపిపి, లక్ష్మినారాయణ సొసైటీ వైస్‌ఛైర్మన్, పెంట్యానాయక్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ గండీడ్, రాంచంద్రారెడ్డి వ్యవసాయ కమిటి ఛైర్మన్, గోపాల్ రైతు సమ్వయ సమితి ప్రెసిడెంట్, రేణుక దశరథ్ ఎంపిటిసి, ఇ.రాంరెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్, ఇ. వెంకట్‌రెడ్డి, పిట్ల మాణిక్యం, బిఆర్ఎస్‌పార్టీవెన్నచెడ్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీసీతారామ కళ్యాణం

- వనపర్తిలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో రాములోరికి పట్టువస్త్రలు సమర్పించిన మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులు
- పామాపురంలో స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు
- కళ్యాణాన్ని వీక్షించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తజన సందోహం



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కుటుంబ సభ్యులతో కలిసి పట్టువస్త్రాలతో ర్యాలీగా వస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి30 ప్రభాతవార్త:** దశరథ నందనుడు, నీలి మేఘశ్యాముడు, ఆజానుబావుడు, శ్రీరామ చంద్రుడి కళ్యాణానికి వేదిక ఏమనగా వనపర్తి ఏమనగా వనపర్తి జిల్లాలోని శ్రీసీతారామాలయాలు, శివాలయాలు, శ్రీ ఆంజనేయస్వామి తదితర ఆలయాల్లో గురువారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు ఆలయాలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం శ్రీ సీతారాముల కళ్యాణంతో భక్తులతో కళకళలాడింది. మంత్రి నిరంజన్‌రెడ్డి దంపతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి పట్టువస్త్రాలతో ఊరేగింపుగా వచ్చి వేడుకలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆలయంలో జరిగిన కళ్యాణోత్సవానికి స్వయంగా తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంత్రి సాదర స్వాగతం పలికిన పురోహితులు సీతారాముల కళ్యాణమే కమణీయంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని రామాలయాలకు, ఆంజనేయ స్వామి గుడిలో జరిగే సీతారాముల కళ్యాణానికి మంత్రి నిరంజన్ రెడ్డి ముత్యాల తలంబ్రాలను పంపించారు. జిల్లాలోని కొత్తకోట మండలం పామాపురం గ్రామంలో నిర్వహించినశ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులుహాజరై స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించి భక్తులు తరించారు. కళ్యాణ వేడుకకు భక్తులు వేలాది తరలిరావడంతో భక్తులతోఆలయాలు కళకళలాడాయి. స్వామి, అమ్మ వార్లను దర్శించుకున్న భక్తులు ఆలయాల దగ్గర ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్నిస్వీకరించారు. మరికొన్నిఆలయాల్లో కోలాటాలు, బొడ్డెమ్మలు, సాంస్కృతిక కార్యక్రమాలతోస్వామివారి కళ్యాణాన్ని ఘనంగా జరిపారు.



ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి దంపతులు



శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు



శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు



దర్శనమిచ్చిన శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలు

### కొములగట్టు వెంకటేశ్వరస్వామికి

## ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి

**పెద్దమందడి, మార్చి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జంగమాయిపల్లి గ్రామంలో కొములగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారిలో నూతనంగా నిర్మించిన రెండవ ముఖద్వారాన్ని శ్రీసీతారాముల కళ్యాణోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వాసంతి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ముఖద్వార(ఆర్చి) నిర్మించేందుకు ముందుకు వచ్చి పూర్తి చేసిన కొట్కూరి శ్రీనివాస్ రెడ్డి దంపతులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, ఉపసర్పంచ్శ్రీనివాస్ యాదవ్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యం, నాయకులు కొండల్, జబ్బు శ్రీనివాసులు యాదవ్, నాగేంద్రం, గొర్ల శేఖర్‌గౌడ్, శివ, యాదగిరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ముఖద్వారం (ఆర్చి)ను ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మంత్రికి స్వాగతం పలుకుతున్న జంగమాయిపల్లి గ్రామస్థులు

## నూతన రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కెటిదొడ్డి, మార్చి 30 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచెడు గ్రామంలో శ్రీశ్రీశ్రీతిక్క వీరప్పస్వామి జాతర మహోత్సవం సందర్భంగా రథోత్సవంను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలలో దేవాలయాలలో పండగ వాతావరణం నెలకొందని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేయడానికి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేయడానికి రథము తప్పనిసరిగా ఉండాలి అన్నారు. రథోత్సవంలో స్వామివారి దర్శన భాగ్యము కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధం గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి రాజశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపిలు రామకృష్ణ నాయుడు, వీరన్న రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, జయమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ భగవంతు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, జంగిలప్ప, నారాయణ, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

## కన్నుల పండువగా శ్రీసీతారాముల కళ్యాణం

**కోయిల్‌కొండ, మార్చి30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్ కొండలో వెలసిన శ్రీరామకొండ దివ్యక్షేత్రంలో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీరామ నవమి వేడుకలకు నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిలు హాజరై శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. కళ్యాణం కన్నుల పండువగా కొనసాగింది. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున శ్రీరామకొండ దివ్య క్షేత్రానికి తరలివచ్చారు. భక్తజనానికి ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి శశికళ భీంరెడ్డి, కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి.కృష్ణ, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి రోజా జగన్‌గౌడ్, జి.మనోజ్‌కుమార్, బి. వెంకట్‌నారాయణ, లక్కి లక్ష్మినారాయణగౌడ్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శ్రీసీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే



## ఘనంగా రాములోరి కళ్యాణం



రాకొండలో సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, ప్రజలు

**తెల్కపల్లి, మార్చి 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పరిసర గ్రామాలైన తెల్కపల్లి, రాకొండ, ఆలేరు తదితర గ్రామాలలో గురువారం శ్రీరామనవమి పర్వదినోత్సవం సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని అశేష జనవాహిని మధ్య వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుండి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం రాకొండ గ్రామాలోని రామకొండ గుట్టపైన, తెల్కపల్లి మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో, ఎస్సీ కాలనీలోని ఉపసర్పంచ్ ఆర్. కృష్ణయ్య ఇంటి ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో, ఆలేరు గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల, ఎంపిటిసిలు, మండల ప్రజా ప్రతినిధులు, వార్డు సభ్యులు, వివిధపార్టీల నాయకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**మహ్మదాబాద్, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలోని మహ్మదాబాద్, గాదిర్యాల్, చౌదర్‌పల్లి, మొకర్లబాద్, వెంకట్‌రెడ్డిపల్లి, దేశాయిపల్లి గ్రామాలలో గురువారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గం.లకు అర్చకుల వేదమంత్రోచ్ఛరణాలతో సీతారాముల కళ్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, డిసిసిబి ఛైర్మన్ మనోహర్‌రెడ్డి, మాజీ ఛైర్మన్ రుద్రారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్‌కమతం శ్రీనివాసరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కెఎం నారాయణ పాల్గొన్నారు.

## కిందపడి యువకుడికి తీవ్రగాయాలు

- సిఐ చొరవతో ఆసుపత్రికి తరలింపు



**ఉట్కూర్, మార్చి 30 ప్రభాతవార్త:** మండలంలోని తిప్రాస్‌పల్లి గ్రామానికి చెందిన నరసింహ మక్తల్‌కు తిరిగి వస్తుండగా గురువారం రాత్రి ఉట్కూర్ మండల కేంద్రంలో బస్సు దిగాడు. కొంత దూరం నడుస్తుండగా కింద పడడంతో తనకు గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి మక్తల్ వెళ్తున్న మక్తల్ సిఐ సీతయ్య, సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, ఇంఛార్జి ఎస్సై అఫ్జల్, ఎంపిటిసి హన్మంతులు గమనించి వాహనాలను ఆపారు. వారు 108 వాహనానికి సమాచారం అందించి నారాయణపేట ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తరలించి మానవత్వాన్ని చాటారు. గాయపడిన వ్యక్తిని తరలించడంలో సిఐ, సర్పంచ్ ప్రత్యేకత చొరవ తీసుకుని ఆసుపత్రికి తరలించడంతో స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షల సమయంలో స్వల్ప మార్పులు

- ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహణ : డీఈఓ రవీందర్ వెల్లడి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 30 ప్రభాతవార్త:** ఏప్రిల్ 3నుండి జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల వేళల్లో చేయబడిన స్వల్ప మార్పులను గమనించవలసిందిగా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యాధికారి రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు పరీక్ష వేళలు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటాయని తెలిపారు. కాగా మొదటి రోజు ప్రథమ బాష కాంపోజిట్ కోర్సు తీసుకున్న అభ్యర్థులకు మాత్రం మధ్యాహ్నం 12.50 వరకు పరీక్ష ఉంటుందని అన్నారు. ఉదయం 9.30 నుండి 11.30 వరకు 2గంటలు పార్ట్-1 పేపర్, 11.50నుండి మధ్యాహ్నం 12.50 వరకు పార్ట్-2 పేపర్లు రాయాల్సి ఉంటుందని డీఈఓ పేర్కొన్నారు. 11.30 నుండి 11.50వరకు ఖాళీ సమయంలో పార్టు-1సమాధాన పత్రాలు తీసుకొని పార్ట్-2 ప్రశ్న పత్రాలు సమాధాల పత్రాలు ఇవ్వడానికి వీలుగా సమయం కేటాయించబడిందని అన్నారు. అదే విధంగా జనరల్ సైన్స్ పరీక్ష రోజు ఉదయం 9.30 నుండి 11.00వరకు ఒకటిన్నర గంటలు పిజికల్ సైన్స్, 11.20 నుండి 12.50 వరకు ఒకటిన్నర గంటలు బయోలాజికల్ సైన్స్ పేపర్లు ఉంటాయని, 11గంటల నుండి 12గంటల వరకు ఫిజిల్ సైన్స్ సైన్స్ సమాధానాల పత్రాలు తీసుకొని బయోలాజికల్ సైన్స్ పత్రాలు, సమాధాన పత్రాలు ఇవ్వడానికి సమయం కేటాయించబడిందని ఆయన తెలిపారు. పార్-బిట్ పేపర్ 15నిమిషాల ముందు మాత్రమే ఇవ్వబడుతుందని అన్నారు. ఫిజికల్ సైన్స్ పేపర్ కు ఉదయం 10.45గంటలకు బయోలాజికల్ సైన్స్ పేపర్ కు మధ్యాహ్నం 12.35 గంటలకు పార్ట్-బి బిట్ పేపర్ ఇవ్వబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మిగిలిన అన్ని సబ్జెక్టులకు మాత్రం అర గంట ముందు మాత్రమే అనగా మధ్యాహ్న 12గంటలకు బిట్ పేపర్ ఇవ్వబడుతుందని తెలిపారు. 3వ రోజు ఆంగ్ల బాష పరీక్ష రోజుమాత్రం బిట్ పేపరు ప్రశ్న పత్రంతో కలిసి ఇవ్వబడుతుందని, విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించాలని, అలాగే నిర్ణీత సమయానికి 5నిమిషాలు మించి ఆలస్యంగా పరీక్ష కేంద్రానికి వచ్చినచో కేంద్రంలోకి అనుమతించబడరని, ఈ విషయాలను విద్యార్థులు గమనించాలని ఆయన సూచించారు. కాగా ప్రభుత్వం గుర్తింపు కార్డు పొందిన వారు తప్ప ఇతరులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి వెళ్లకుండా నిషేదాజ్ఞలు విధించబడ్డాయని తెలిపారు. ఇన్విజిలేటర్లు, ఛీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులతో సహా ఎవరికి సెల్‌ఫోన్ గాని ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రి పరీక్ష కేంద్రంలోకి తీసుకుపోవడానికి అనుమతి లేదని డీఈఓ స్పష్టం చేశారు. విద్యార్థులు బస్సుల్లో హాల్ టికెట్ చూపిస్తూ ఫ్రీగా అప్ అండ్ డౌన్ చేయవచ్చు అని తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల దగ్గర విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.